పల్లికొండేశ్వరస్వామివారి సేవలో తమిళనాడు హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో బాసిల్లుతున్న శ్రీపల్లికొండేశ్వరస్వామి ఆలయాన్ని తమిళనాడు హైకోర్టు న్యాయమూర్తి పుష్ప సత్య నారాయణ శనివారం దర్శించుకు న్నారు.ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఏపీఎం బాలాజీ రెడ్డి దగ్గరుండి హైకోర్టు న్యాయమూర్తి పుష్ప నారాయణ దంపతులు పూజలు చేశారు. తొలత మరగ దాంబికవాల్మీకేశ్వర స్వామి అమ్మవార్లను దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం దాంపత్య సమేత దక్షిణామూర్తి స్వామి వారిని దర్శించుకున్న అనంతరం పల్లికొండేశ్వర స్వామి వారిని దర్శించుకుని పూజలు చేయడం జరిగింది.తదనంతరం ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేసన్ న్యాయమూర్తి పుష్ప నారాయణ దంపతుల చేత నందీశ్వరునికి పూజలు చేయించారు. అనం తరం నందీశ్వరుని ముఖమండపం వద్ద ఆలయ చైర్మన్ బాలాజీ రెడ్డి న్యాయమూర్తి దంపతులకు పూలమాలలు వేసి కండువా సమర్పించారు. ఆలయ అర్చకులు కార్తికేయ బృందం న్యాయమూర్తి పుష్ప నారాయణ దంపతులను మంగళ వాయిద్యాల మధ్య ఆశీర్వదించారు.తదనంతరం ఆలయ చైర్మన్ బాలాజీ రెడ్డి న్యాయమూర్తి దంపతులకు పల పుష్పాలను తీర్థ ప్రసాదాలను అందించడం జరిగింది.

శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి సాలకట్ల సాక్షాత్కార వైభవోత్సవాల బుక్ లెట్ ఆవిష్కరించిన జేఈవో

విశాలాంధ్ర -తిరుమల : శ్రీనివాస మంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జూన్ 24 నుండి 26వ తేదీ వరకు జరుగనున్న సాక్షాత్కార వైభవోత్సవాల బుక్ లెట్ ను జేఈవో వీర బ్రహ్మం శనివారం రాత్రి పరిపాలన భవనంలోని తన చాంబర్లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జూన్ 22వ తేదీన ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. మూడు రోజులపాటు ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. జూన్ 24న పెద్ద శేష వాహనం, జూన్ 25న హనుమంత వాహనం, జూన్ 26న గరుడ వాహనంపై స్వామివారు రాత్రి 7 నుండి 8 గంటల వరకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించనున్నారు.జూన్ 27న పార్వేట ఉత్సవం : సాక్షాత్కార వైభవో త్సవాల మరుసటి రోజైన జూన్ 27వ తేదీన పార్వేట ఉత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. శ్రీవారి మెట్టు సమీపంలోని మండపంలో ఉదయం 7 నుండి ఈ ఉత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆస్థానం, పార్వేట ఉత్సవం ఘనంగా నిర్వహిస్తారు. ఆలయ స్పెషల్ గ్రేడ్ డెప్యూటీ ఈవో వరలక్ష్మి, పిఆర్వో డాక్టర్ రవి , అర్చకులు నారాయణ దీక్షితులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మాతాశిశు మరణాలు జరగకుండా చూడాలి

విశాలాంధ్ర - తిరుపతి : జిల్లాలో ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రులలో ఎక్కడైనా మాతాశిశు మరణాలు జరగకుండా చూడాలని,ఒక వేల జరిగితే అందుకు కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి హెచ్చరించారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీహరి తెలిపారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలమేరకు కలెక్టర్ కార్యాలయంలో మాతాశిశు మరణాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీ హరి, మాతాశిశు మరణాలపై సంబంధిత కుటుంబ సభ్యులు,ఆశా కార్యకర్తలు,ఏఎన్ఎంలు,అంగన్వాడీ కార్యకర్తలు,వైద్యుల సమక్షంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ చిన్న పాటి పొరపాటుకు తావులేకుండా ప్రసవ సమయంలో నియమావళి మేరకు వైద్యపరీక్షలు జరిపి తల్లి,బిడ్డల క్షేమానికి ప్రాధాన్యతనివ్వాలని పేర్కొన్నారు. ప్రభుత్వ,ప్రైవేటు ఆసుపత్రులల్లో జరిగే మాతృ మరణాల పై సంబందిత బంధువులు వివరణలను పరిగణలోకి తీసుకుంటామని, నిర్లక్ష్యం వహించిన వారిపై తప్పనిసరి చర్యలు ఉంటాయని అన్నారు. జిల్లాలో గత ఫిబ్రవరి మాసం నుండి ఏప్రిల్ వరకు ఒక మాతృ మరణం మరియు ఆరు శిశుమరణాలు చోటు చేసుకున్నాయని , ప్రభుత్వ లక్ష్యం జీరో మరణాలని గుర్తించి పనిచేయాలని అన్నారు. గర్భవతులు మరియు శిశువులు సరైన సమయానికి చికిత్స పొందుతున్నారా లేదా చూడటం, కిల్కారి అకాడమీ వారి ఆరోగ్య సలహాలు, సూచనలు పొందేలా చేయడం,వారు ఇతర రాష్ట్రాలకు వెళ్ళినా వారితో మాట్లాడి వైద్య పరిక్షల రికార్డులు తెప్పించుకుని పి. హెచ్.సి. డాక్టర్ కు చూపించి పాటించాల్సిన సూచనలు ఎప్పటికప్పుడు వారికి తెలపాలని అన్నారు.ఇందుకు గవర్నమెంట్, ప్రైవేటు సంబంధం ఉన్నా వారు అందరూ కూడా ఈ సమీక్షా సమావేశానికి తప్పక రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ సమీక్షలో ఈ సమీక్షలో కమిటీ కన్వినర్ మరియు జిల్లా వైద్య అధికారి డా.శ్రీహరి అరుణ సులోచన ,డి సిహెచ్ఎస్ మణి, డి ఐ ఓ శాంతకుమారి, అనస్థీషియా నుండి డాక్టర్ రాధ,ఎమ్డిఆర్ నోడల్ అధికారి భువనేశ్వరి, బ్లడ్ బ్యాంకు అధికారి ప్రసన్న ఠాగూర్, చిన్న పిల్లల వైద్యులు రాజశేఖర్,డిపిఎంఓ శ్రీనివాసరావు,డిప్యూటీ డి ఎం హెచ్ఓలు సుధారాణి, హనుమంతరావు,ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి సూపరింటెం డెంట్ పార్థ సారథి,డెమో ఇంఛార్జి బాబు నెహ్రూ రెడ్డి,డిఐఓ సెక్షన్ సిబ్బంది మరియు ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు పాల్గొన్నారు.

జూన్ 26న వాచీలు ఈ-వేలం

విశాలాంధ్ర -తిరుమల : తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలలో హుండీ ద్వారా భక్తులు కానుకగా సమర్పించిన వాచీలను జూన్ 26న రాష్ట్ర ప్రభుత్వ కొనుగోలు పోర్టల్ ద్వారా ఈ- వేలం వేయనున్నారు. ఇందులో టైటాన్, క్యాషియో, టైమెక్స్, ఆల్విన్, సొనాట, టైమ్‌వెల్, ఫాస్ట్‌ట్రాక్ కంపెనీల వాచీలున్నాయి.కొత్తవి/ఉపయోగించిన/పాక్షికంగా దెబ్బతిన్న వాచీలు మొత్తం 26 (1135 నంబర్లు) లాట్లు ఈ-వేలంలో ఉంచారు. ఇతర వివరాలకు తిరుపతిలోని టీటీడీ మార్కెటింగ్ కార్యాలయాన్ని 0877-2264429 నంబరులో కార్యాలయం వేళల్లో, టీటీడీ వెబ్‌సైట్ ఋఋఋ.అతీబఝశ్రీఖ.శీతీస్త్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ పోర్టల్ www.konugolu.ap.gov.in ను సంప్రదించగలరు.

ప్రభుత్వ పాటశాల విద్యే మిన్న

- నేదురుమల్లి రామ్‌కుమార్

దేశంలో ఎక్కడ లేని విధంగా విద్యా రంగంలో అనేక సంస్కరణలు అమలు : జిల్లా కలెక్టర్

పేద మధ్యతరగతి విద్యార్థులకు అండగా మన ముఖ్యమంత్రి జగనన్న : డా.శిరీష

విశాలాంధ్ర -తిరుపతి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చదువే ఆస్తిగా భావించి పేద పిల్లల చదువు పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి నాడు- నేడు పథకంతో నిధులు ఖర్చు చేయ డంతో కార్పోరేట్ విద్య కన్నా ప్రభుత్వ బడులలో చదువుతున్న వారు మంచి రిజల్ట్స్ తో పాస్ అవుతున్నారని బోర్డు అఫ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ త్రూ ఎడ్యుకేషన్ ఆఫ్ ఎ.పి చైర్మన్ ఎన్ రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం ఉదయం స్థానిక శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ ఆడిటోరియం లో జిల్లా స్థాయి జగనన్న ఆణి ముత్యాలు కార్యక్రమం లో ఎన్. రామ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిదిగా, జిల్లా కలెక్టర్ కె . వెంకటరమణ రెడ్డి, సభాధ్య క్షులుగా, నగర పాలక మేయర్ డాక్టర్ శిరీష , 2022-23 విద్య సంవత్సరంలో ఇంటర్ మరియు 10 వ తరగతిలో ప్రతిభ కనబరి చిన మొదటి 3 ర్యాంకుల సాదించిన వారికి జగనన్న ఆణి ముత్యాల బహు మతుల ప్రధా నంలో పాల్గొన్నారు. బోర్డు అఫ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ త్రూ ఎడ్యుకేషన్ ఆఫ్ ఎ.పి చైర్మన్ ఎన్ . రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మం త్రి చదువే ఆస్తిగా నమ్మి విద్యరంగంపై అనేక పథకాలు అమలుచేసి కార్పోరేట్ దీటుగా ప్రభుత్వ పాటశాలలను తీర్చిదిద్దారని అన్నారు. నేడు విద్యార్థులు ప్రభుత్వ బడుల లో విద్య బోధన తక్కువేం కాదని, ప్రతిభలో తగ్గేదేలే అన్న విధంగా ప్రతిభ కనబ రిచారని అన్నారు. పేద మధ్య తరగతి కుటుంబాల తల్లితండ్రుల్లు తమ పిల్లలకు ప్రభుత్వ బడులలో సీట్లు ఇప్పించాలని అనేక మంది వస్తున్నారని అందులో ఏఒక్కరు కూడా ప్రైవేటు విద్య సంస్థలలో సీటు కావాలన్నా వారు ఒక్కరూ లేరని దీనిని బట్టి మన రాష్ట్రంలో అధ్యా పకులు, ఉపాధ్యాయులు బోధన విధానం వల్ల ప్రతిభ తెలుస్తు న్నదని అన్నారు. జిల్లాలో అన్ని పాటశాలలకు, కళాశాలలకు చెందిన 941 మంది విద్యార్థులు జగనన్న ఆణి ముత్యాలు అందుకోవడం సంతోషమని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యారంగంలో సంస్కరణలు అమలుతో గత 2 సంవత్సరాలుగా మంచి ఫలితాలు వస్తున్నా యని అందుకు కారణం విద్యరంగంలో సంస్కరణలు అమలు చేయడం, నాడు - నేడు అమలు చేసి 10రకాల సౌకర్యాల కల్పన, మరుగు దొడ్లు నిర్మించి రన్నింగ్ వాటర్ ఏర్పాటు, మంచి వాతావరణం కల్పి ంచడం జరిగిందని అన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రము కూడా ఇన్ని విద్య సంస్కరణలును అమలు చేయలేదని రానున్న కాలములో గొప్ప ఫలితాలు సాదించి మంచి పౌరులుగా ఎదగాలని గౌ. ముఖ్యమంత్రి చెప్పినట్లు విద్యపై పెట్టే ప్రతి పైసా ఖర్చు కాదని, ఇది పెట్టుబడి అన్ని నిరూపించాలని అన్నారు. నేడు జగనన్న ఆణిముత్యాలు అందుకుంటున్న విద్యార్థుల తల్లితండ్రులను చూస్తే వారి కళ్ళలో తమ పిల్లల భవిష్యతును చూస్తున్న ఆనందం వారిలో కనిపిస్తు న్నదని అన్నారు.నగర పాలక మేయర్ డాక్టర్ శిరీష మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి నవరత్న లకు ప్రాధాన్యతనిస్తూ పేద, మధ్య తరగతి పిల్లల విద్యకు, ఉన్నత విద్యకు ప్రత్యేక స్థానం కల్పిస్తూ అమ్మఒడి, విద్య కానుక, విద్య దీవెన, వసతి దీవెన, ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ క్లాసు రూమ్ వంటివి ఏర్పాటు చేసి విద్యలో అనేక మార్పులు తీసుకువచ్చారని, నేడు జగనన్న ఆణిముత్యాల పేరుతో ప్రతి పాట శాలలో ఎస్. ఎస్.సి, ఇంటర్ పరీక్షలలో ప్రతిభ కనబరించిన మొదటి ముగ్గు రని ఎంపిక చేసి వారి తల్లితం డ్రులను, విద్య బోదన చేప ట్టిన గురువులను కలిపి ఒకే వేదిక పై సన్మానించడం సంతో షంగా ఉందని అన్నారు. సమావేశ అనం తరం ఎస్.ఎస్.సి, ఇంటర్ పరిక్షలలో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన 52 మంది విద్యా ర్థులకు మొదటి బహుమతి రూ. 50 వేలు, రెండవ బహు మతి రూ . 30 వేలు, మూడవ బహుమతి రూ .15వేలునగదు, ప్రశంసాపత్రం, మెడల్‌లను తల్లితం డ్రుల, గురువుల సమక్షంలో విద్యార్థులకు అందించి, ఘనంగా సన్మానించి, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధి కారి శేఖర్ స్వాగతో పన్యాసం చేపట్టగా డిప్యూటి ఎడ్యుకేషన్ అధికారులు,ఎం.ఇ.లు,జగనన్నఆణిముత్యాలుఅందుకున్నవిద్యార్థులు వారి తల్లిదం డ్రులు , గురువులు పాల్గొన్నారు.

శిల్ప కళాశాలను సందర్శించిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ

విశాలాంధ్ర -తిరుపతి : టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ వేంకటేశ్వర శిల్ప కళాశాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, టీటీడీఈవో శ్రీ ఎవి ధర్మారెడ్డితో కలిసి శనివారం సందర్శించారు. కళాశాల ప్రదర్శనశాలలో ఆలయ నిర్మాణము, శిల, సుధా, దారు, లోహ శిల్పాలు, సంప్రదాయ చిత్రలేఖనం, కలంకారీ పెయింటింగ్ విభాగాలను మంత్రి పరిశీలించారు. తెలుగురాష్ట్రాల్లో ఇలాంటి కళాశాల ఇంకెక్కడా లేదని ఈవో మంత్రికి తెలిపారు. కళాశాలలో విద్యార్థులకు ఉచిత విద్య, భోజనం, హాస్టల్ సదుపాయం కల్పిస్తున్నట్లు చెప్పారు. కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులకు లక్ష రూపాయలు వారి పేరు మీద బ్యాంక్ లో డిపాజిట్ చేసి, కోర్సు పూర్తి అయిన తర్వాత వడ్డీతో సహా వారికి అందిస్తున్నట్లు ఈవో వివరించారు.కోర్సు పూర్తి అయ్యాక ఉద్యోగ, ఉపాధి అవ కాశాలు ఎలా ఉన్నాయని మంత్రి ఆరా తీశారు. సనాతన శిల్ప శాస్త్రాన్ని భవిష్యత్ తరాలకు అందిం చేందుకు టీటీడీ చేస్తున్న కృషిని మంత్రి అభినందించారు.అనంతరం రాతివిగ్రహాలు తయారుచేసే విభాగాన్ని పరిశీలించి, విగ్రహాల తయారీకి రాతిని సమకూర్చుకునే పద్ధతులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఈ నాగేశ్వరరావు, టీటీడీ సాంకేతిక సలహాదారు రామచంద్రా రెడ్డి, దేవాదాయ శాఖ స్థపతి పరమేశ్వరప్ప, కళాశాల ప్రిన్సిపల్ వెంకట రెడ్డి పాల్గొన్నారు.

గాంధీజి దండి మార్చ్ విగ్రహాలు ఏర్పాటు చేయండి: కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని కూడల్లలో సుందరీకరణ పనులు చేపట్టాలని, ముత్యాలరెడ్డి పల్లె కూడలిలో మహాత్మాగాంధీజీ దండి యాత్ర ప్రతిబంబించేలా విగ్రహాలను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ తెలిపారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై కమిషనర్ హరిత మాట్లాడుతూ తిరుపతి నగరంలో ప్రతి ఒక్క కూడలి సుందరంగా వుండేలా తీర్చిదిద్దాలన్నారు. భాలాజీకాలనీ పూలే సర్కిల్ వద్ద ఇటీవల వేస్ట్ వస్తువులతో ఏర్పాటు చేసిన నెమలి విగ్రహం ప్రజలను ఆకట్టుకున్నట్లు, మిగిలిన సర్కిల్లో కూడా ప్రజలకు స్పూర్తినిచ్చే విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఫ్రీ లెఫ్టుల వద్ద గ్రీనరిని ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా వేస్ట్ మెటిరియల్ తో బొమ్మలు తయారు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచనలు జారి చేసారు. టౌన్ క్లబ్ సర్కిల్ ఫ్రీ లెఫ్ట్ వద్ద నున్న గోడలపై ఆకర్షణీయమైన చిత్రాలను వేయించాలన్నారు. తిరుపతి నగరంలోని సర్కిల్లీ సుందరీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులకు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ సూచించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డిఈలు దేవిక, గోమతి, రవీంద్రరెడ్డి, సంజీవ్ కుమార్, మహేష్ పాల్గొన్నారు.

గురుకుల బాలికలకు ప్రోత్సహ బహుమతులు

విశాలాంధ్ర-పీలేరు :విద్యారంగములో విజయం సాధించాలంటే ప్రతి విద్యార్థిని కష్టాన్ని ఇష్టపడాలని అప్పుడే లక్ష్యసాధన సాధ్యపడుతుందని పీలేరు పట్టణ యువ వైసిపి నాయకులు కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు. శనివారం పీలేరు పట్టణంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల పదవ తరగతి లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన బాలికలకు, నగదు ప్రోత్సవాహక బహుమతులు చైతన్య రెడ్డి అందజేశారు.మొదటి బహుమతిగా ఎం. సౌందర్య కు 20వేల రూపాయలు ,రెండవ బహుమతి ఎం.ప్రసన్నకు పదివేల రూపాయలు చైతన్య రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.నిత్యం మీకోసం,మీ లక్ష్యం కోసం సమయాన్ని కేటాయించుకొని మెరుగైన ఆలోచనతో చదివితే,మానసిక స్థైర్యాన్ని అందిస్తూ లక్ష్యానికి చేరువ చేస్తుందని,ఈ ప్రోత్సహ నగదు బహుమతులు ప్రతి సంవత్సరం ఇవ్వడం జరుగునని తెలియజేసి మరియు పాఠశాల సౌలభ్యం కోసం తక్షణ అవసర నిమిత్తం 10 కుర్చీలు కూడా ఇవ్వడం జరిగింది.

ఉగాదికే జగనన్న గృహప్రవేశాలు అన్నారు

ఇళ్ళు మొన్న ఇచ్చారయ్యా ...

విశాలాంధ్ర -బాలాయపల్లి : ఉగాది కే గృహప్రవేశాలు అని ఇళ్ళు ఇప్పుడు ఇచ్చారంటూ మండలం లోని కయ్యురు గ్రామంలో జరిగిన గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం లో పలువురు మహిళలు వైస్సార్సీపీ వెంకటగిరి సమన్వయ కర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి మొం పెట్టుకున్నారు. ఈ సందర్బంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ జగనన్న పక్కా గృహాలు మంజూరులో ఆలస్యం కావడం వల్ల గృహాలు నిర్మించుకునేందుకు పలు రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా చేతిపంపు బోర్లు మరమ్మత్తులకు గురికావడం తో తాగునీటి కోసం అనేక అవస్థలు పడుతున్నామని వివరించారు. అంతేకాకుండా వేణుగోపాల పురం లో ఉన్న మంచినీటి సరఫరా మోటార్ మరమ్మత్తులకు గురి అయి నాలుగు రోజులు అవుతుందని అధికారులు పట్టించుకోలేదని నేదురుమల్లి దృష్టికి తీసుకువచ్చారు. ఓట్లకోసం వస్తారని తమ సమస్యలు కూడా పరిష్కరించాలని కొందరు మహిళలు నిలదీశారు. మరికొందరు మహిళలు పక్కాగృహాలు మంజూరు చేయాలని కోరారు. మురుగు కాలువలు లేనందువలన వర్షపు నీరు పోక దుర్గంధం వెదజల్లుతోందని దానిని పరిష్కరించాలని కోరారు. చేతి పంపు ద్వారా వచ్చే నీరు ఉప్పు నీరు అని మహిళలు చెప్పడం తో స్వయంగా ఆయన చేతిపంపు ద్వారా వచ్చే నీరుని తాగి పరిశీలించారు. దీంతో ఆయన ఆయా శాఖల అధికారులు ను పిలిచి సమస్య ను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో నేదురుమల్లి కుమారుడు విక్రాంత్ రెడ్డి ఎంపీపీ భాస్కర్ రెడ్డి, జయంపు సొసైటీ అధ్యక్షులు వెందోటి కార్తీక్ రెడ్డి, యాచవరం సొసైటీ అధ్యక్షులు రావిళ్ల వెంకట కృష్ణయ్య, తహసీల్దార్ శ్రీనివాసులు ఎంపీడీఓ రవీంద్ర బాబు, వి వో పి ఆర్ డి మోహన్ రాజు మరియు ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేసే కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు : ఏబీవీపీ

విశాలాంధ్ర - గూడూరు : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ గూడూరు శాఖ ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ ఉన్నత బాలుర పాఠశాల ఆవరణంలో ఉన్న ఉప విద్యాశాఖ అధికారి కార్యాలయంలో శనివారం ఏఓ అంకయ్యకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా నాయకులు చిన్న మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభమైందన్నారు. గూడూరు డివిజన్ పరిధిలోని కొన్ని కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తూ, అధిక డబ్బులతో పుస్తకాలు అమ్మకాలు చేస్తూ, తల్లిదండ్రులను ఇబ్బంది పెడుతున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించనప్పటికీ విద్యాశాఖ అధికారులు దున్నపోతు మీద వర్షం పడినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు వెంటనే తనిఖీలు చేసి అధిక ఫీజులు, పుస్తకాలు అమ్మకాలు చేస్తున్నటువంటి కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి శివశంకర్ నగర సహాయ కార్యదర్శి జయకృష్ణ, చైతన్య, ఏబీవీపీ నాయకులు రోషన్, శివ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా 650వ నవావరణ హోమం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని శ్రీ సాయి సత్సంగ నిలయం విజయదుర్గ ఉపపీఠంలో శ్రీగాడ్ దివ్య ఆశీస్సులతో శనివారం 650 నవావరణ హోమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి విశేషాలంకరణ ఏర్పాటు చేశారు. కలిశ ప్రతిష్ఠ, మహా గణపతి పూజ, సర్వ దోష నివారణ, కాకాలి హోమాలను నిర్వాహకులు కోట సునీల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించి హోమా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను డాక్టర్ కోట సునీల్ కుమార్ స్వామి దంపతులు, కోట ప్రకాశం దంపతులు వ్యవహరించారు.

జగనన్న ఇళ్ళనిర్మాణాలపై అలసత్వంవద్దు : కమిషనర్

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతి అర్బన్ నివాసితులకు కేటాయించిన జగనన్న ఇంటి నిర్మాణాలపై అలసత్వం వద్దని అధికారులకు, కాంట్రాక్టర్లకు తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత ఐఏఎస్ సూచించారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం మునిసిపల్ ఇంజనీర్లు, హౌసింగ్, రెవెన్యూ, ప్లానింగ్ అధికారులు, లే అవుట్ల నిర్మాణాలు చేపట్టిన కాంట్రాక్టర్లతో తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత ఐఏఎస్ మాట్లాడుతూ ఇప్పటికే అన్ని సమావేశాల్లోను జూలై నెలలో గృహ ప్రవేశాలకు జగనన్న ఇళ్ళ నిర్మాణాలను నిర్దేసించిన లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని స్పష్టంగా తెలియజేసిన కూడా ఇంత వరకు అనుకున్న మేరకు లక్ష్యలను చేరుకోకపోవడం అధికారుల పర్యవేక్షణ లోపంగాను, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంగాను పరిగణించాల్సి వస్తుందన్నారు. తిరుపతి నగరంలోని అర్హులైన ప్రజలకు చిందేపల్లి, జీపాళెం, కల్లూరు, ఎం.కొత్తపల్లి, సూరప్పకశం, టిసి.అగ్రహారం ప్రాంతాల్లో నిర్మిస్తున్న జగనన్న ఇళ్ళను లే అవుట్ల వారిగా చర్చిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మిస్తున్న జగన్న నిర్మాణాలను వేగవంతం చేయాలని, ప్రతి ఒక్క కాంట్రాక్టర్ జూలై 17 కల్లా తమకిచ్చిన లక్ష్యాల మేరకు ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేయవల్సిందేనని కమిషనర్ హరిత ఆదేశాలు జారీ చేసారు. ఇసుక తక్కువగా వున్నాయనే విషయాన్ని కాంట్రాక్టర్లు తెలియజేయగా, లే అవుట్లకు ఇసుకను పంపిణి చేసే కాంట్రాక్టర్ కు కమిషనర్ సూచనలు చేస్తూ ప్రతి లే అవుట్లలో ఇసుక దంపులను ఏర్పాటు చేయాలని, ఇకపై ఎక్కడ కూడా ఇసుక కొరత అనే మాట రాకుడదన్నారు. లే అవుట్లలో నీటి కొరతపై మాట్లాడుతూ రిపేర్లు అయిన బోర్లను వెంటనే మరమ్మతులు చేయించాలని, కావల్సినన్ని బోర్లను వేయించాలని, వాటికి మోటర్లు ఏర్పాటు చేసి ట్యాంక్ల నిర్మాణాల్లోకి నీటిని నిలవ చేయాలని, కాంట్రాక్టర్లకు నీటి కొరత రాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. సిమెంట్, ఇటుకలు, ఐరన్ కొరత లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు కమిషనర్ ఆదేశాలు జారీ చేసారు. సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు కాంట్రాక్టర్లను సమన్వయం చేసుకొని లే అవుట్లపై నిరంతరం పర్యవేక్షణ వుండాలన్నారు. తిరుపతి వాసులకు కేటాయించిన జగనన్న ఇంటి నిర్మాణాలను వేగవంతం చేసి త్వరలో జరుగు గృహ ప్రవేశాలకు సిద్దం చేయాలని హౌసింగ్ అధికారులు, ఇంజనీర్లు, కాంట్రాక్టర్లలకు తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత ఐఏఎస్ ఆదేశాలు జారీ చేసారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, హౌసింగ్ పి.డి వెంకటేష్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారి కె.ఎల్.వర్మ, ప్లానింగ్ అధికారులు శ్రీనివాసులు రెడ్డి, బాలసుబ్రమణ్యం, ఫైర్ అధికారులు శ్రీనివాసరావు, శ్రీనాథ్ రెడ్డి, డిఈలు సంజీవ్ కుమార్, రవీంద్రరెడ్డి, దేవిక, గోమతి, మహేష్, హౌసింగ్ అధికారులు మోహన్ రావు, శ్రీనివాసులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

విజయవాడ రైల్వేడివిజన్ ఆపరేషన్ ఏడిఆర్ఎం శ్రీకాంత్

విశాలాంధ్ర - గూడూరు : రైలు ప్రమాదాలు జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, విధులలో సిబ్బంది అలసత్వం వహిస్తే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని విజయవాడ రైల్వేడివిజన్ ఆపరేషన్ ఏడిఆర్ఎం శ్రీకాంత్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని రైల్వే గెస్ట్ హౌస్‌లో పలు శాఖల అధికారులతో ఏడిఆర్ఎం సమావేశం నిర్వహించారు.శాఖల వారీగా సిబ్బందితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఒరిస్సాలో జరిగిన రైలు ప్రమాదం బాధాకరమన్నారు. రైలు ప్రమాదాలు జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రమాదాలకు తావులేకుండా చూడాలని కోరారు. విధులలో సమస్యలు ఎదురైనప్పుడు ఉన్నతాధి కారులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రయాణికులకు మంచి సేవలు అందించినప్పుడు ఉద్యోగులకు కూడా గుర్తింపు వస్తుందన్నారు. ఈ సమావేశంలో సీనియర్ సేఫ్టీ ఆఫీసర్ శ్రీనాథ్, డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాసరావు, స్టేషన్ సూపరెంట్ వెంకటేశ్వరరావు, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

టీటీడీ ఆలయాల్లో దాతల సహకారంతో భక్తులకు అన్నప్రసాద వితరణ చేయాలి : జెఈవో

విశాలాంధ్ర -తిరుమల : టీటీడీ ఆధ్వర్యంలో గల తిరుపతి పరిస రాల్లోని స్థానికాలయాలు, బయటి ప్రాంతాల్లోని ఆలయాల్లో దాతల సహకారంతో అన్నప్రసాద వితరణకు చర్యలు చేపట్టాలని జెఈవో వీరబ్రహ్మం అధికారులను కోరారు. ఆయా ఆలయాల అధికా రులతో శనివారం జెఈవో వర్చువల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జెఈవో మాట్లాడుతూ చంద్రగిరి, తొండవాడ, ఒంటిమిట్ట, మంగళంపేట, బూరగమంద తదితర ప్రాంతాల్లోని టీటీడీ ఆలయాల్లో దాతల సహకారంతో ఇదివరకే భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తున్నారని, ఇదేతరహాలో మిగతా టీటీడీ ఆలయాల్లో ఏర్పాట్లు చేయాలని చెప్పారు. బయట ప్రాంతాలకు వెళ్లే యాత్రికులకు ఆయా ప్రాంతా ల్లోని టీటీడీ ఆలయాల గురించి తెలిసేలా సూచికబోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. యాత్రి కులు సంచరించే రైల్వే స్టేషన్, బస్టాండు ఇతర ముఖ్యమైన ప్రాంతాల్లో సమాచారాన్ని ఏర్పాటు చేయడం ద్వారా యాత్రికులు సులభంగా ఆల యాలకు విచ్చేసి స్వామి, అమ్మవార్లను దర్శించు కుంటారని చెప్పారు. ఈ సూచికబోర్డులు పర్యాటక శాఖ ద్వారా, ముఖ్యమైన కూడళ్లలో ఏర్పాటు చేయాలని, టీటీడీ వెబ్‌సైట్, ఎస్వీబీసీ ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఇటీవల జమ్మూ లోనూ, అదేవిధంగా నారాయణవనం ఆలయాల వద్ద ప్రధాన రహ దారుల్లో ఏర్పాటుచేసిన ఆకర్షణీయమైన సూచికబోర్డుల తరహాలో ఇతర ప్రాంతాల్లోని టీటీడీ ఆలయాలకు వెళ్లే మార్గాల్లో ఏర్పాటు చేయాలన్నారు. ఆయా ఆలయాల్లో కల్యాణోత్స వంతోపాటు ఇతర ఆర్జితసేవలు ప్రారంభించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలిం చాలని జెఈవో కోరారు. ఆలయాల్లో పచ్చదనం-పరిశుభ్రతలో భాగంగా చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కోసం మొక్కలు పెం చాలని డిఎఫ్ఓను ఆదేశించారు. ఆలయాల్లో ఉభయదారుల సంఖ్య ను మరింత పెంచేదిశగా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ప్రతి ఆలయంలో శ్రీవారిసేవకులు, భక్తుల ద్వారా అభిప్రాయ సేకరణ జరిపి తగినచర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమీక్షలో డెప్యూ టీ ఈవోలు గోవిందరాజన్, గుణభూషణ్‌రెడ్డి, విజయకుమార్, వరలక్ష్మి, శాంతి, నటేష్ బాబు, దేవేంద్ర బాబు, ఏఈవో కృష్ణా రావు, రిషికేష్, కురుక్షేత్ర, కన్యాకుమారి, భువనేశ్వర్, జమ్మూ తది తర ఆలయాల అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

చిత్తూరు జిల్లా

పశుబీమాను సద్వినియోగం చేసుకోవాలి : ఉప ముఖ్య మంత్రి

విశాలాంధ్ర -చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల కోసం అమలు చేస్తున్న వై ఎస్ ఆర్ పశు బీమా పథకం ను సద్విని యోగం చేసు కోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె. నారాయణ స్వామి పేర్కొన్నారు. శనివారం చిత్తూరు నాగయ్య కళాక్షేత్రం నందు వై.యస్.ఆర్ పశు బీమా పథకం నకు సంబంధించిన పోస్టర్స్‌లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎక్సైజ్ శాఖామాత్యులు కె. నారాయణస్వామి, చిత్తూరు పార్ల మెంటు సభ్యులు ఎన్.రెడ్డప్ప, జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ చేతుల మీదుగాఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిత్తూరు మేయర్ అముద, జడ్పీ వైస్ చైర్మన్ రమ్య, ఐసిడిఎస్ రాయలసీమ జోనల్ చైర్మన్ శైలజా రెడ్డి, జడ్పీ మహిళా స్థాయి సంఘ చైర్మన్ భారతి, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి ప్రభాకర్, జడ్పీ సిఈఓ ప్రభాకర్ రెడ్డి, సంబంధింత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

జగనన్న ఆణిముత్యాలల్లో ప్రభంజనం సృష్టించిన సదుం గురుకుల పాఠశాల

విశాలాంధ్ర - సదుం : సదుం గురుకుల పాఠశాల లోని 10 వ తరగతి విద్యార్థులు కే రాకేష్ యాదవ్ ప్రథమ స్థానం రిసతీష్ సాయి ద్వితీయ స్థానం కే రంజిత్ కుమార్ తృతీయస్థానం గా ఎంపిక కావడం జరిగింది. వీరికి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సాగిలి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి నారాయణ స్వామి మరియు చిత్తూరు రెడ్డెప్ప వీరి చేతుల మీదుగా 50,000 /- రూపాయలు, 30,000/-రూపాయలు , 15,000 /-బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఒకే పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు ఎన్నిక కావడం చాల సంతోషంగా ఉన్నది అని పాఠశాల యొక్క ప్రిన్సిపాల్‌ని కలెక్టర్ గారు అభినందించారు. ఈ పాఠశాలకు పూర్తి సహాయ సహకారాలు అందించిన మన రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి గారికి మరియు పాఠశాల యొక్క ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు పాఠశాల యొక్క ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు .

ఉత్తమ విద్యార్థులకు సన్మానం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల జట్టు ఉన్నత పాఠశాలలో శనివారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా ఉత్తమ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 534 మార్కులతో ప్రథమ స్థానం లో నిలిచిన అనూష, 528 మార్కులతో ద్వితీయ స్థానం సాధించిన గ్రీష్మ, 525 మార్కులతో మూడవ స్థానం సాధించిన సాయి పృధ్వి ని ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి ఘనంగా సన్మానించి నగదు ప్రోత్సాహకాలు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లు రాశీ ప్రసాద్, ఈశ్వరి గోవర్ధన్, ఎంఈఓ సిద్ధరామయ్య, పేరెంట్స్ కమిటీ చైర్ పర్సన్ రేష్మ ,ఇన్చార్జి హెడ్మాస్టర్ సయ్యద్ సాహెబ్ , వైసిపి నాయకులు నాదముని రెడ్డి ,ప్రభాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యకు పేదరికం అడ్డుకాకూడదు

విశాలాంధ్ర - కార్వేటినగరం: విద్యకు పేదరిక అడ్డుకాదదని జూనియర్ కళాశాల ప్రన్సి పాల్ బాలసుబ్ర మణ్యం రాజు అన్నారు. ఆర్కేఎస్సార్ జూని యర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం సీఈసీ గ్రూపులో ప్రతిభ కనబరిచి ఆణిముత్యాన్ని అందుకున్న స్వాతిని శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పేద కుటుంబంలో పుట్టి పెరిగి చదువులో రాణించి ఉత్తమ మార్కులు సాధించ డంతో ప్రభుత్వం అందించిన ప్రోత్సాహక నగదు బహుమతిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి చేతులు మీదుగా అందుకుని తమ కళాశాల పేరు ప్రతిష్టను నిలబెట్టిందన్నారు. అలాంటి విద్యార్థులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని రానున్న విద్యాసంవత్సరానికి ఆణిము త్యాలుగా ప్రతిభా అవార్డును అందుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పలువురు పాల్గొన్నారు.

రీసర్వేను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొండి

విశాలాంధ్ర - కార్వేటినగరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్దార్ రవికుమార్ రాజు అన్నారు. శనివారం కొల్లాగుంట పంచాయతీలో చేపట్టిన రీసర్వే రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న రీసర్వేను రైతులు సద్విని యోగం చేసుకుని తమ ఆస్తిని పదిలంగా ఉంచుకోవాలన్నారు. రీసర్వే చేయడం ద్వారా గ్రామాల్లో తమ ఆస్తులను సులబంగా గుర్తించి పక్కాగ రికార్డు చేసుకోవచ్చన్నారు. అదే విధంగా వివాదాల్లో భూములకు కూడా రీసర్వే ఒక పరిష్కార మార్గమని చెప్పారు.భూ సర్వే అనంతరం యజమానికి హక్కు దృవీకరణ పత్రాన్ని అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టి మొట్టమొదటగా కొల్లాగుంట గ్రామానికి విచ్చేసిన తహసీల్దార్ను సర్పంచ్ దివ్య, ఎంపీటీసీ శ్రీనివాసులురెడ్డి, మండల కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్రెడ్డి, మాజీ సర్పంచ్ మునికృష్ణ మాజీ సింగిల్ విండో డైరెక్టర్ సుబ్రమణ్యం. మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ సుగుణమ్మ, వైఎస్సార్సీపీ నాయకుడు గాంధీ పలువురు శాలువలు కప్పి, గజ మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు వాసు, లోకేష్, వీఆర్వో గుణ, పలువురు పాల్గొన్నారు.

23 నుంచి ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటినగరంలో వెలసి ఉన్న శ్రీద్రౌపదీ సమేత ధర్మరాజులు స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను ఈ నెల 23 నుంచి అత్యంత వైభవంగా నిర్వహిం చనున్నట్లు ఆలయ పాలక మండలి చైర్మన్ సోమనాథ్ తెలిపారు. శనివారం ఆయన ఆలయంలోని ఏర్పాట్లను పరిశీలించారు. పది రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వ హించనున్నట్లు పేర్కొన్నారు. ద్రౌపదీ అమ్మ వారి ఆలయంలో జరిగే ఈ ఉత్సవాలకు అత్యధికంగా భక్తులు తరలి వచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని చెప్పారు. అదే విధంగా గ్రామ స్తులు, ఉదయదారులు కార్యక్రమ నిర్వాహణకు సహకరించాలని కోరారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పలువురు పాల్గొన్నారు.

ఆసుపత్రి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు ప్రభుత్వ ,అపోలో ఆసుపత్రిలో గత 20 సంవత్సరాలుగా శానిటేషన్, సెక్యూరిటీ, సూపర్వైజర్లుగా పనిచేస్తున్న కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం చిత్తూరు ప్రభుత్వ ప్రధాన వైద్యశాల మెడికల్ సూపరింటెంట్ అరుణ్ కుమార్ కి అపోలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెంట్ ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకత్వంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్. నాగరాజు మాటాడుతూ గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న పారిశుద్ధ్యం సెక్యూరిటీ ,సూపర్వైజర్లుగా పనిచేస్తున్న వారి నెలసరి జీతాల్లో పిఎఫ్ కోసం డిటెక్టివ్ చేసిన పీఎఫ్ డబ్బుల అరియర్స్ డబ్బులను కొంతమంది సిబ్బందికి మంజూరు చేసి మరి కొంతమంది సిబ్బందికి మంజూరు చేయకపోవడం చాలా బాధాకరమన్నారు అలాగే ప్రభుత్వ ఆసుపత్రి ,అపోలో ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బందికి ప్రభుత్వ జీవో549 ప్రకారం వేతనాలు మంజూరు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, గుర్తింపు కార్డు మంజూరు చేయాలని,

సూపర్వైజర్లకు యూనిఫారం మంజూరు చేయాలని అనేకసార్లు రాతపూర్వకంగా ఇచ్చినప్పటికీ సమస్య ఇప్పటిదాకా పరిష్కారం కాలేదు అధికారులు చేస్తాం ,చూస్తాం, ప్రాసెస్ జరుగు తున్నదని చెప్పుతూ కాలయాపన చేస్తున్నారు తప్ప సమస్య పరిష్కారం కాలేదు .సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే వారం తర్వాత ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దాసరి చంద్ర, చిత్తూరు బ్రాంచ్ నాయకులు దామోదర్ రెడ్డి ,శంకరయ్య , రఘు తదితరులు పాల్గొన్నారు .

పేదవాడి తలరాత మార్చేది విద్యే

విద్య సమాజంలో సమానత్వాన్ని స్థాపిస్తుంది : డిప్యూటీ సిఎం

విశాలాంధ -చిత్తూరు: పేద వాడి తలరాతను మార్చే శక్తి విద్యకు ఉందని, విద్య సమాజంలో అంటరానితనాన్ని పోగొట్టి సమానత్వాన్ని ఏర్పర స్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎక్సైజ్ శాఖామాత్యులు కె.నారాయణస్వామి అన్నారు. శనివారం చిత్తూరు నాగయ్య కళాక్షేత్రం నందు జగనన్న ఆణిము త్యాలు కార్యక్రమంలో భాగంగా 10వ తరగతి ఇంటర్మీడియట్ లో మొదటి ,రెండవ మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లిఉప ముఖ్య మంత్రి మాట్లాడుతూ. రాష్ట్రం లోని ప్రతి పేద వాడి పిల్లలు కలెక్టర్లు, ఎస్.పిలు, డాక్టర్లు, ఇంజినీర్లు వంటి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నదే ముఖ్య మంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆశయమని తెలిపారు. కుల, మత, ప్రాంత, పార్టీలకు అతీతంగా పేదరికాన్ని మాత్రమే అర్హతగా భావించి పేద వారి అభ్యున్నతికి ముఖ్యమంత్రి పాటుపడు తున్నారన్నారు. దేశంలో ఏము ఖ్యమంత్రి చేయలేని విధంగా విద్య కొరకు ముఖ్య మంత్రి రూ.60,329 కోట్లు ఖర్చుపెడుతున్నారని తెలిపారు. జగనన్న ఆణిముత్యాలు పథకం ద్వారా నియోజకవర్గం పరిధిలో 10 వ తరగతిలో మొదటి, రెండవ, మూ డవ స్థానాలు సాధించిన విద్యార్థులకు వరుసగా రూ. 15,000, రూ. 10, 000, రూ. 5,000 నగదు పురస్కారంతో పాటుగా మెరిట్ సర్టిఫికెట్, మెడల్, మొమెంటుతో వారి తల్లిదండ్రులను దుస్సాలువతో సన్మానం , ఇంటర్మీడియట్‌లో మొదటి,రెండవ మూడు బహుమతులు సాధించిన వారికి ఒక్కొక్కరికి రూ. 15,000 లు, అలాగే జిల్లా స్థాయిలో పదవ తరగ తిలో మొదటి బహుమతి గాను రూ50,000, రెండవ బహుమతి గాను రూ. 30, 000, తృతీయ బహుమతి గాను రూ. 15,000, ఇంటర్మీడియట్ లో మొదటి, రెండవ, మూడవ స్థానాలు సాధించిన విద్యార్థులకు రూ.50,000 లు నగదు బహుమతి గా అందిస్తూ మెరిట్ సర్టిఫికెట్, మెడల్, మొమెంటు ప్రదా నం చేయడం జరుగుతున్నదని తెలిపారు. వీటితో పాటు నాడు - నేడు, అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, జగనన్న గోరుముద్ద, ఇంగ్లిష్ మీడి యంలో విద్య వంటి కార్యక్ర మాలను ప్రవేశ పెట్టారని తెలిపారు. చిత్తూరు ఎంపి రెడ్డప్ప మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆర్థికంగా ప్రతి కుటుం బాన్ని ఆదుకుంటున్నారని తెలిపారు. పెత్తందారు వ్యవస్థను రూపుమాపాలని అందుకు విద్యకు పెద్దపీట వేస్తూ ప్రతి పేదవారి పిల్లలు చదువుకోవాలని, విద్య కొరకు ఎంతైనా ఖర్చు పెట్ట దానికి తానూ ఎల్లప్పుడూ ముందుంటానని ముఖ్యమంత్రి అంటుం టారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని బాగా చదువుకుని తమ ఊరికి, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని ఐ ఏ ఎస్ లు, ఐ పి ఎస్ లు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి ,జడ్పీ సిఈఓ ప్రభాకర్ రెడ్డి, డి ఈ ఓ విజయేంద్ర రావ్, సమగ్ర శిక్ష ఎ పి సి వెంకట రమణా రెడ్డి, సోషల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ డిడిలు రాజ్యలక్ష్మి ,రబ్బానీ భాషా, మూర్తి, గురుకుల పాఠశాల డి సి ఓ జయ భారతి, డి ఐ ఈ ఓ దయానంద రాజు, సంబంధింత అధికారులు, ప్రజా ప్రతి నిధులు పాల్గొన్నారు.

కళామందిరం వార్షికోత్సవ పోటీలు

విశాలాంధ్ర - పలమనేరు : తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో నిర్మించిన కళా మందిరం ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహి స్తున్నట్లు సంస్థ అధ్యక్షులు పి తులసీనాథం నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. 7 నుంచి 10 తరగతుల విద్యార్థులు తెలుగు భాష రక్షణకు తీసుకోవలసిన చర్యలు అనే అంశం గురించి రెండు పేజీలకు మించకుండా వ్యాసం రాసి పంపా లన్నారు. 1 నుండి6 తరగతుల విద్యార్థులు తెలుగువారి సంస్కృతి ప్రతిబింబించే విధంగా చిత్రలేఖనం గీసీ పంపాలన్నారు. ఏ తరగతి వారైనా 100కు పైగా పద్యాలు చెప్పగలిగే పిల్లలు తమ పేర్లను 9346249011కు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలన్నారు. పి తులసీనాథం నాయుడు కళామందిరం సాయి గార్డెన్ సిటీ గంగవరం పలమనేరు చిరునామాకు ఈనెల 30వ తేదీ లోపు చేరే విధంగా ప్రభుత్వ తపాలా ద్వారా మాత్రమేపంపాలన్నారు. జూలై 9వ తేదీన నిర్వ హించబోయే ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఒక్కో విభాగం నుంచి 10మందికి బహుమతులు అందిస్తామన్నారు.

శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటినగరం ప్రసిద్ధి రుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో టీటీడీ సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో విధులు నిర్వహిస్తున్న టీటీడీ ఉద్యో గులు పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా టీటీడీ ఆలయ అధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ పేదలకు అన్నదానం చేయాలనే ఔదార్యం కలిగిన దాతలు ముందుకొచ్చి వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రతి శనివారం నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో పాలు పంచుకొని తమ దాతృత్వాన్ని చాటుకోవాలని కోరారు. టీటీడీ వారు ప్రారంభించిన అన్నదాన కార్యక్రమాన్ని పేదలు సద్విని యోగం చేసుకోవాలని, ప్రతి శనివారం నిర్వహించేఈకార్యక్రమంలోపాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్ర మంలో టీటీడీ ఆలయ సిబ్బందులు, భక్తులు పాల్గొన్నారు.

జూన్ 21న ఆస్థానమండపంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

విశాలాంధ్ర - తిరుమల : తిరుమల ఆస్థాన మండపంలో జూన్ 21న ఉదయం 6 నుండి 8 గంటల వరకు అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుగనుంది. ఇండో టిబెటన్ బార్డర్ పోలీస్ ఫోర్స్ ఆధ్వర్యంలో యోగా శిక్షకులు ఇందులో యోగా సనాలు, వాటి వల్ల శారీరకంగా, మానసి కంగా కలిగే ఉపయోగాలను తెలియజేస్తారు.ఇండో టిబెటన్ బార్డర్ పోలీస్ ఫోర్స్‌తోపాటు టీటీడీ ఉద్యోగులు, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఇండోటిబెటన్‌బార్డర్‌పోలీస్ ఫోర్స్ 53 బెటాలియన్ డెప్యూటీ కమాండెంట్‌ఆయుష్ దీపక్ ఆధ్వర్యం లో ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి.

మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర - పలమనేరు : చిత్తూరు జిల్లాలోని వివిధ ప్రాంతాలలో ఉన్న మామిడి రైతులు పరిస్థితి దారుణంగా ఉందని రైతు సంఘం నాయకుడు ఉమాపతి నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఈ సీజన్లో మామిడికాయ అందించే రైతులు లక్షలాది రూపాయలు ఖర్చులు పెట్టి కనీసం కోత కూలీలు కూడా రాకుండా రైతులు పెట్టిన పెట్టుబడులకు వడ్డీలు చెల్లించేందుకు కూడా రావడం లేదన్నారు. ప్రతి సారి మామిడి సీజన్లో అందరూ సిండికేట్ కావడంతో వారి వారికి దొరికినంత దోచుకుం టున్నారే కానీ మామిడి రైతుల గురించి ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం వలన రైతులు గిట్టు బాటు ధరలు లేకుండా అప్పులు పాలవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరో ప్రక్క అకాల వర్షాలకారణంగానష్టపోయామని తెలిపారు.

పులిచెర్ల తహశీల్దార్‌గా శేషగిరిరావు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండల తహశీ ల్దార్‌గా శేషగిరిరావు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ తహశీల్దార్ గా ఉన్న అమర్నాథ్ రొంపిచర్ల మండలానికి బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన నూతన తహశీల్దార్ మాట్లాడుతూ అందరి సహకారంతో భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. నూతన తహశీల్దార్‌కు ఆర్ఐ దొరస్వామి కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి సన్మానించారు.

ఆవులపల్లి లో నూతన ఆధార్ కేంద్రం

విశాలాంధ్ర-సోమల : సోమల మండలం ఆవులపల్లి సచివాలయం నందు నూతన ఆధార్ నమోదు కేంద్రాన్ని మండల తాసీల్దారు శ్యాం ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రజలు అందరు ఆధార్ సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మని కుమార్ మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కోతల విద్యుత్‌తో రైతులకు కష్టాలు

విశాలాంధ్ర - గంగవరం: మండలంలోని పలుగ్రామాల్లో అప్రకటిత విద్యుత్ వలన రైతులు తీవ్రంగా ఇబందులు పడు తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .గుండుగల్లు గ్రామం లోని రామూర్తి అనేరైతు వ్యవసాయ ట్రాన్స్ ఫార్మ్ 15 రోజుల క్రితం కాలిపోయింది. విద్యుత్ అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోని పాపాన పోలే దని రైతు కన్నీటి ఆరోపించారు . చేతికి వచ్చిన టమోటా పంట నోటికి రాకుండ ఎండిపోయిందని రైతు ఆవేదన చెందుతు న్నాడు. దీనిపై విద్యుత్ అధికారులు స్పందించి రైతుల నూతన ట్రాన్స ఫార్మర్ అమర్చాలని, తిరిగి వ్యవసాయం చేసుకోవటానికి వీలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మామిడికి గిట్టుబాటు ధర కల్పించాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి యస్.నాగరాజు

విశాలాంధ్ర- చిత్తూరు: జిల్లాలో మామిడి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు జిల్లా కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. చిత్తూరు జిల్లాలో మామిడి పంట ఎక్కువగా దిగుబడి కావడంతో మామిడి రైతులకు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మామిడి పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో మామిడి రైతులు పంటను రోడ్లు పై పారపోస్తున్నారని ఆవేదన చెందారు. బిడ్డల చూసుకొని పంట చేతికి వచ్చేసరికి రైతుకు గిట్టుబాటు ధర లేకపోవడంతో మామిడి రైతులు అల్లాడిపోతున్నారని అన్నారు ఇలాంటి తరుణంలో ప్రభుత్వం, చిత్తూరు జిల్లా కలెక్టర్ గారు జోక్యం చేసుకొని మామిడి రైతులను ఆదుకోవాలని ,గిట్టుబాటు ధరలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఫ్యాక్టరీ యజమానులతో చర్చించి మామిడి రైతులను ఆదుకోవాలని విన్నవించారు.

కువైట్‌లో ఘనంగా రామచంద్రయాదవ్ జన్మదినవేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త బోడే రామచంద్ర యాదవ్ గారి జన్మదినం ఆదివారం రోజున కావడంతో శనివారం నాడు కువైట్ ఉమేరియా గార్డెన్ లో తెలుగువారు ముందస్తుగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్నమయ్య, కడప, నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన కువైట్ లోని తెలుగువారు రామచంద్ర యాదవ్ జన్మదిననీ పురస్కరించుకొని కేక్ ను కట్ చేసి పంచిపెట్టి ముందస్తుగా రామచంద్రయాదవ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కువైట్ లోని యాదవ కులస్తులతోపాటు తెలుగు వారంతా ఏకమై వందలాదిమంది జన్మదిన వేడు కల కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువ నేత రామచంద్ర యాదవ్ నిండు నూరేళ్లు క్షేమంగా ఉండాలని, రాజకీయాల్లో ఆయనకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. జన్మదినవేడుకలకు హాజరైన వందలాదిమందికి అన్నదానం చేశారు. కార్యక్రమాల్లో కువైట్ రామచంద్ర యాదవ్ యువసేన ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

జగనన్న సురక్ష పథకాన్ని ఇంటింటికి చేరవేయాలి :ఎంపిడివో

విశాలాంధ్ర - చంద్రగిరి: జగనన్న సురక్ష పథకాన్ని ఇంటింటికి చేరవేయాలని ఎంపీడీవో రమేష్ బాబు అన్నారు. చంద్రగిరి ఎంపీడీవో కార్యాలయంలో జగనన్న సురక్ష పథకం పై సచివాలయ సిబ్బందికి, కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్లు సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఈ పథకం పట్ల ప్రజలకు అవగాహన కల్పించా లన్నారు. ప్రతి ఇంట్లో విద్యార్థులకు కావలసిన సర్టిఫికెట్లు, కౌలు రైతుల సర్టిఫికెట్లు ఇంటింటికి వెళ్లి ఉచితముగా అందజేస్తామన్నారు. నెలరోజుల వరకు ఈ పథకం అమలవుతుందని, దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోనేటట్లు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శిరీష, ఈవోపీఆర్డీ శశిరేఖ, కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు: ఎంఎల్‌సీ

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని కొంగనపల్లి పంచాయతీ లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం చిత్తూరు జిల్లా ఎంఎల్సీ భరత్ కొంగనపల్లి గ్రామంలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రభు త్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికి అందుతున్నాయా తదితర అంశాలపై ప్రజలకు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కొంతమంది డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది దీంతో రోడ్లపై మురుగునీరు నిల్వ ఉండి దోమలు విపరీతంగా పెరిగాయని దీంతో చిన్న పిల్లలు సైతం జ్వరాల బారిన పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంఎల్సీ భరత్ కు సమస్యలను వివరించారు వెంటనే స్పందించిన ఆయన డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించి పది లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు అనంతరం కొళ్ళుపల్లి వెంకటాపురం గ్రామాల ప్రజలు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కోరడంతో వెంటనే స్పందించి అర్హులైన వారందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు బాబురెడ్డి కో కన్వీనర్ చంద్రారెడ్డి ఎంపీపీ సుబ్రహ్మణ్యం సర్పంచ్ కమలమ్మ ఎంపీటీసీ సౌందర్య వైసీపీ నాయకులు సుగుణప్ప మరియు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో ఇద్దరు మృతి

విశాలాంధ్ర - పుంగనూరు: కుటుంబ కలహాలతో ఇద్దరు మృతి చెందిన సంఘటన పట్టణంలో చోటుచేసుకుంది ఎస్సై మోహన్ కుమార్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి నవాబ్ పేట లోని రామ్ నగర్ కు చెందిన నక్షత్ర 18 అదే ప్రాంతానికి చెందిన వరసకు తండ్రి అయిన గంగులప్ప 35ను ప్రేమిం చడంతో గతంలో పోలీస్ స్టేషన్ నందు ఇరు కుటుంబాలు ఫిర్యాదు చేసుకోవడం జరిగిం దని అందులో భాగంగా గ్రామ పెద్దలతో మాట్లాడి నచ్చ చెప్పి పంపడం జరిగిందని తెలియజేశారు ఇరు కుటుంబాల గొడవలతో కలత చెందిన నక్షత్ర 18 గంగులప్పా 35 మండలంలోని కంగా నెల్లూరు గ్రామ సమీపాన ఉన్న అడవిలో శనివారం రోజున చెట్టుకు ఊరి వేసుకొని ఆత్మహత్య చేసుకు న్నట్లు మాకు వచ్చిన సమాచారం మేరకు తెలి సింది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను కిందికి దించి ప్రభుత్వ వైద్యశాలకు పంచనామా నిమిత్తం తరలించి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం తెలియజేస్తామన్నారు.

విద్యుత్ ఉద్యమంతో

వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం

ప్రజలకు భారంగా మారిన విద్యుత్ ఛార్జీలు తక్షణమే తగ్గించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్

విశాలాంధ్ర -తిరుపతి : ప్రజలకు భారంగా మారిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి డిమాండ్ చేశారు. శనివారం ఎస్పీడీసీఎల్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి మాట్లాడుతూ విద్యుత్ ట్రూ ఆఫ్ చార్జీలు, సర్ చార్జీలు, కస్టమర్ చార్జీల పేరుతో జగన్ ప్రభుత్వం ప్రజల ను దోచుకుంటుందని వాపోయారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో అధికారం రాకముందు చంద్రబాబు ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలతో ప్రజ లపై భారం మోపుతున్నారని నేను అధికారంలోకి వచ్చిన వెంటనే 200 యూనిట్లు వరకు ఉచితంగా ఇస్తానని ప్రకటించారని అధికారంలోకి వచ్చిన తర్వాత అతి తక్కువ కాలంలోనే 11 సార్లు పెంచిన చరిత్ర జగన్మోహన్ రెడ్డి దేనిని తెలపారు. మే నెలలో వచ్చిన బిల్లులు మాత్రమే ఒక్కొక్క ఇంటికి 500కు పైగా అదనంగా బిల్లు వేసారని దీనివలన ప్రజలపై భారం మోపడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ప్రజలపై భారం మారిన విద్యుత్ ఛార్జీలను తక్షణమే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తగ్గించుకోకపోతే బషీరాబాద్ తరహాలో విద్యుత్ ఉద్యమం తప్పదని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలను వైసీపీ ప్రభుత్వం అత్యంత ఉత్సాహంతో వేగవంతంగా అమలు చేస్తుందని విమర్శించారు. దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం రైతు మోటార్లకు మీటర్ల బిగించడానికి ఆదానికి దారా దత్తం చేశారని కొన్ని రాష్ట్రాలలో ప్రభు త్వాలు వ్యతిరేకస్తున్న రైతుల నుంచి అత్యధికంగా వ్యతిరేకత వస్తున్న తరుణంలో బిజెపి కనుకూలంగా ఉన్న రాష్ట్రాలలో ఇప్పుడు ఇళ్లకు కూడా స్మార్ట్ మీటర్లు బిగించాలని ఇది కూడా ఆదాని సమస్త కే వొప్ప చెప్పారని రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తనపై ఉన్న కేసుల నుండి బయటపడదానికి అత్యుత్సా హంతో స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని వాపోయారు. స్మార్ట్ మీటర్లు వలన భారీ దోపిడీ జరుగుతుందని దీనివలన విద్యుత్ వినియోగదారులపై అధిక భారాలు మోపే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీల తక్షణమే తగ్గించాలని స్మార్ట్ మీటర్లు ను పెట్టే విధానాన్ని వెంటనే విరమించు కోవాలని లేనియెడల అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ప్రజలను చైతన్యవంతం చేసి వైసీపీ ప్రభుత్వానికి విద్యుత్ షాక్ తెప్పిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే రాధాకృష్ణ, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి నదియా, నగర కార్యవర్గ సభ్యులు ఎస్ డి రవి, ఎస్ శివ, కే వై రాజా,రామకృష్ణ, పద్మనాభరెడ్డి, ఎస్ మంజుల ,రత్నమ్మ, ఆర్ బలరాం, గోవిందస్వామి, సిహెచ్ శివ, రామచంద్ర య్య,వెంకటేష్ సురేష్, రాజశేఖర్,సుధా,ప్రమీల,అఖిల,అలివేలమ్మ,బాబు,సూరి,నరసింహులు, సునీల్, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

మామిడికాయ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

విశాలాంధ్ర -పుత్తూరు : మామిడికాయ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి రైతులు విందుతున్నంగా నిరసన మామిడికాయలను రోడ్డుపై పారదోలారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్య క్షులు డి మహేష్ పుత్తూరు పట్టణ నందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని పుత్తూరు మండలంలోని అడవి కండ్రిగ గ్రామంలో మామిడి రైతులతో పంటకు మామిడికాయలను రోడ్డుపై నేలపాలు చేశారు ఒకవక్క గాలి వానతో మామిడికాయలు రాలిపోతూ నష్టం చేకూరుస్తా ఉంటే మరోవక్క కాయలకు గిట్టుబాటు ధర లేక యాజమాన్యాలు అతి చౌకైన అడుగుతున్నారని పంటలో కోయడానికి కూలీలు కూడా ధర పలకడం లేదని రైతులు ఆవేదన చెందారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి పంట పడతారు కల్పించాలని నిరసన తెలి పారు. ఈ సందర్భంగా డి మహేష్ మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం పంటలకు కనీస ధర నిర్ణయిస్తుంది దీన్నే కనీసం మద్దతు ధర మినిమం సపోర్టింగ్ ప్రైస్ అంటారు ఒకవేళ మార్కెట్లో ధరలు పడిపోయిన ప్రభుత్వం ఎం ఎస్ పి వద్ద రైతులు నుండి పంట కొనుగోలు చేస్తుంది దీనివల్ల రైతులు నష్టపోకుండా ఉంటారు రైతులు మేలు కోసం ఏళ్ళ తరబడి ఈ ఎం ఎస్ పి విధాన ప్రారంభంలో ఆహా నిర్ణయిస్తారు జిల్లా కలెక్టర్ ఆదేశాలు సారం జ్యూస్ ఫ్యాక్టరీలో రైతులకు కిలోపు 15 :50 పైసలు చెల్లించాలని తెలిపిన ఫ్యాక్టరీ యాజమాన్యం వారు మాత్రం రైతులకు 12 రూపా యలు చెల్లించి చేతులు దులుపుకుంటున్నారని తెలిపారు రైతుల నష్టపోకుండా మద్దతు ధర కల్పిం చాలని డిమాండ్ చేశారు తమిళనాడు నుంచి మామిడి ఎక్కువగా దూస్ ఫ్యాక్టరీ వారు దిగుమతి చేసుకుంటున్నారని తక్కువ ధరకే ఇక్కడ ఉన్న రైతులకు ధర కల్పించలేకపోతున్నారు దాని ద్వారా రైతుల నష్టపోతున్నారు కావున పై అధికారులు వెంటనే వాటిపైన చర్యలు తీసుకోవాలని రైతులను ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మోహన్ రాజు ప్రేమానంద్ రాజు, కేశవులు, ,వెంకటేశులు,సుబ్ర హ్మణ్యం రాజు,సెల్వరాజ్ఆచారి,రవి,భాస్కర్ ,రమేష్, కృష్ణారెడ్డి, తదితర రైతులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - చిట్టమూరు : చిట్టమూరు మండలంలో జూన్ నెల 25వ తారీఖున ప్రారంభం కానున్న లోకేష్ బాబు పాదయాత్రను విజయవంతం చేయాలని గూడూరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ తెలిపారు. శనివారం చిట్టమూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షులు గణపతి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో చిట్టమూరు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు సమావేశమయ్యారు. లోకేష్ పాదయాత్రను జయప్రదం చేయాలని పాశిం సునీల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గంలోని చిట్టమూరు మండలంలో గుణపాతపాలెంలో 25వ తారీఖున లోకేష్ బాబు పాదయాత్ర ప్రారంభమవుతుందని అక్కడనుండి పెళ్ళకూరు జంగాలపల్లి ఎల్లసిరి మన్నేమాల మీదుగా చిట్టమూరు చేరుకోవడం జరుగుతుందని ప్రతి గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్త మొదలు నాయకుల వరకు శ్రద్ధతో గ్రామాలలో అందరినీ కలుపుకొని లోకేష్ బాబు పాదయాత్రను జయప్రదం చేయాలని ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా వచ్చేటువంటి జనవాహిని అదుపు చేసుకుని వారికి కావలసిన ఏర్పాట్లు అన్ని చూసుకోవాల్సిన బాధ్యత ఆయా గ్రామాలలోని టిడిపి కుటుంబ సభ్యులపై ఉంటుందని ప్రతి ఒక్కరూ ఈ పాదయాత్రను ప్రత్యేకంగా పరిశీలించి విజయవంతం చేయాలని సునీల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గుంపర్ల చిన్నారావు బీసీ సెల్ నాయకులు కస్తూరయ్య, జిల్లా రైతు కార్యదర్శి మారం రెడ్డి జనార్ధన్ రెడ్డి,రాష్ట్ర యువజన కార్యదర్శి కామిరెడ్డి సునీల్ రెడ్డి, రాజేష్ రెడ్డి సీనియర్ నాయకులు దువ్వూరు మస్తాన్ రెడ్డి,వేదనపర్తి రాజగోపాల్ రెడ్డి, గోపాల్ నాయుడు,మండల మహిళా అధ్యక్షురాలు పల్లం సునీత పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకృష్ణద్రౌపతి సమేత ధర్మరాజుస్వామిగుడి బ్రహ్మోత్సవాలలో

వన్నెకుల క్షత్రియలకి ప్రాధాన్యత ఇవ్వాలి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకృష్ణ ద్రౌపతి సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలలో వన్నె కుల క్షత్రియులకు ప్రాధాన్యత కల్పించి ఆలయ చైర్మన్ పదవి ఇవ్వాలని శ్రీ కాళహస్తి వన్నె కుల క్షత్రియ ఆర్గనైజర్ సెక్రె టరీ శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంభాకం ముని కృష్ణారెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిలో నుంచి ఉద్భవిం చిన ద్రౌపతి దేవి మా వన్ని కులక్షత్రియుల ఇంటి కుల దైవమని పాండ వుల వంశస్థులమని నెల్లూరు గూడూరు వెంకటగిరి తదితర ప్రాంతాలలో అగ్ని వన్నీ కుల క్షత్రియులు తప్ప మరెవరు శ్రీకృష్ణ ద్రౌపతి సమేత ధర్మ రాజుల ఆలయాల వద్ద అగ్ని గుండం తొక్కరని పేర్కొన్నారు శ్రీకాళ హస్తిలో ఆలయ పాలన బాధ్యతలను వన్నె కుల క్షత్రియులకు ఇవ్వా లని తెలిపారు శ్రీ కాళహస్తి అభివృద్ధి కార్య సాధకులు వన్నె కుల క్షత్రి యుల అభిమాన నాయకుడు శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి శ్రీకృష్ణ ద్రౌపతి సమేత ధర్మరాజు స్వామి గుడి బాధ్యతలను లను వన్నె కుల క్షత్రియులు ఇవ్వాలని వన్నె కులక్షత్రిల ఆర్గనైజ్ సెక్రెటరీగా ఆయన కోరడమైనది అన్నారు.

గృహనిర్మాణశాఖ ఏఈగా అలీ

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండల గృహ నిర్మాణ శాఖ ఏఈగా అలీని నియమించారు. అలీ ఇంతకు మునుపు శ్రీకాళహస్తి మండల ఏఈగా విధులు నిర్వర్తించే వారు. తొట్టంబేడు మండల గృహ నిర్మాణ శాఖ ఏఈగా పని చేస్తున్న సుబ్రహ్మణ్యంను శ్రీకాళహస్తికి బదిలీ చేశారు.

కలవకొండ ఆలయం అన్నదానం

విశాలాంధ్ర-చిల్లకూరు: కలవకొండ శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆలయ చైర్మన్ కందల ఆనందరావు తెలిపారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కొమ్మలపూడి నవీన్ కుమార్ మాట్లాడుతూ చింతవరం గ్రామానికి చెందిన మారాణి సుబ్రమణ్యం నాగభూషణం దంపతులు దాతలు గా వ్యవరించారన్నారు. ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆసక్తి కల దాతలు ముందుకు రావాలని కోరారు.

భూసమస్యలకు పరిష్కారం చూపాలి : సిద్దార్థ్ జైన్

విశాలాంధ్ర - తిరుపతి : రీ సర్వే ద్వారా రైతులకు వారి భూములపై స్పష్టమైన హక్కులు, రాళ్ల పాతడం ద్వారా రక్షణ కల్పిస్తున్నామని ప్రణాళికా బద్దంగా పూర్తి చేయాల్సిన భాద్యత వుందని, అలాగే జగనన్నకు చెబుతాం, స్పందలలో అందిన భూసమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని సర్వే అండ్ సెటిల్ మెంట్ కమిషనర్ సిద్దార్థ్ జైన్ అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరే ట్‌లో తిరుపతి , చిత్తూరు , నెల్లూరు జిల్లాల సర్వే డిపార్ట్‌మెంట్ అధికారులతో జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి, జేసి డికె బాలాజీలతో కలసి సర్వేఅండ్ సెటిల్ మెంట్ కమిషనర్ సిద్దార్థ్ జైన్‌పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ ఏపీలో భూముల రీసర్వే ,భూమి రికార్డుల ఆధునికీకర ణపై పలు సార్లు శిక్షణా తరగతులు ఇవ్వడం జరిగిందని ,రీ సర్వే పూర్తి చేసి గ్రామాలకు సంబంధించిన డిజిటల్ రికార్డులు అందుబాటులోకి తీసుకువచ్చామని రికార్డుల స్వచ్చీకరణ ప్రధా నంగా వుండాలని అన్నారు. అలాగే జగనన్నకు చెబుదాంలో అందిన భూసమస్యల పిర్యాదులను అర్థవంత పరిష్కారం చూపాలి, అర్జీదారు సంతృప్తి ప్రదానం అన్నారు. జిల్లాలలో అందిన పిర్యాదులు, అధికా రులు ఇచ్చిన సమాదానాలు వంటివి పవర్ పా యింట్ ప్రజెం టేషన్ ద్వారా వివరించి పరిష్కారం చూపిన జవాబులపై వివరిం చాల్సిన అంశాలను సర్వే అధికారులు వివరించారు. దేశచరిత్రలో బ్రిటీష్ ప్రభుత్వం తర్వాత తొలిసారి భూము లను రీ సర్వే చేస్తున్నామని , ప్రతి భూ కమతానికి ఆధార్ నంబ ర్‌లా విశిష్ట సంఖ్యను కేటాయించడం జరుగుతోందని , భూ వివాదాలకు స్వస్తి పలకడం లక్ష్యంగా పనిచేయాలన్నారు. రీసర్వే చేపట్టా ల్సిన గ్రామాల్లో ప్రణాలికా బద్దంగా రైతులకు ముం దస్తు అవగా హన కల్పించడం , కేసులకు సంబంధించి సర్వే చేయ రాదని, స్టేటస్ కో వంటివి మినహా రీసర్వే నిర్వహించాలన్నారు. ఈస మీక్షలో సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ ఎడి జయరాజ్ ,మూడు జిల్లాల సర్వే అధికారులు ,మొబైల్‌మేజిస్ట్రేట్‌లు పాల్గొన్నారు.

జిల్లా ఎంపీపీల సంఘం గౌరవ అధ్యక్షురాలుగా ప్రతిమసుశీల్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర- సత్యవేడు: జిల్లా ఎంపీపీల సంఘం గౌరవ అధ్యక్షు రాలుగా సత్య వేడు ఎంపీపీ ప్రతిమసుశీల్ కుమార్ రెడ్డి ఎన్నికయ్యారు. శనివారం తిరుపతి పై వైస్రాయ్ హెూటల్లో జిల్లా ఎంపీపీల సమావేశం రాష్ట్ర ఎంపీపీల సగం అధ్య క్షుడు మేకల హనుమంతరావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎంపీపీలు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ నేపథ్యంలో సత్యవేడు ఎంపీపీ ప్రతిమసుశీల్ కుమార్ రెడ్డిని ఏకగ్రీవంగా గౌరవ అధ్యక్షురాలుగా ఎన్నుకోవడం జరిగింది.నూతన కార్యవర్గంలో మరో 12 మంది సభ్యులు కూడా ఎన్నుకు న్నారు.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షురాలు ప్రతిమసుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎంపీపీల సంఘం గౌరవ అధ్యక్షు రాలుగా తనను ఎన్నుకోవడం వల్ల బాధ్యతలు పెరిగిందన్నారు. ఎంపీపీల సంఘం బలోపేతానికి కృషి చేస్తానని ఆమె చెప్పారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తే సమస్యలు పరిష్కారం కానప్పుడు వాటిని సంఘం దృష్టికి తీసుకుపోతా నన్నారు. సగం బలోపే తా నికి నూతన కార్యవర్గం దృష్టి సారించాలన్నారు.

యేరూరు గ్రామంలో తహశీల్దార్ విచారణ

విశాలాంధ్ర-చిల్లకూరు: యేరూరు గ్రామంలో సర్వే నంబర్ 1185 నందు 50సెంట్ల భూమి నందు రాఘవపురం మంగమ్మ ఇల్లు నిర్మించి నివాసం ఉంటూ గ్రామ పంచాయతీ పన్నులు చెల్లిం పు చేయుచుండగా , రమేష్ అనే వ్యక్తి అదే భూమిలో వేరుశనగ పంటను సాగు చేస్తున్నారు. వారి మధ్య వివాదం ఎర్పడగా సదరు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తహశీల్దార్ శ్రీనివాసులు యేరూరు గ్రామానికి వెళ్లి ఇరు వర్గాల వారిని శనివారం విచారణ చేపట్టారు. తాహశీల్దారు తమ నిర్ణయం వెల్లడించాల్సి ఉంది. తహశీల్దార్ వెంట ఆర్ ఐ రమ్య , రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

అనాధ చిన్నారుల మధ్య కందాటి రజనీకాంత్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- నాయుడుపేట : సూళ్లూరుపేట నియోజకవర్గం బిఆర్ఎస్‌పార్టీ ఇంచార్జ్ కందాటి రజనీకాంత్ శనివారం నాయుడుపేటలోని చేయూత చిన్నపిల్లల అనాధ ఆశ్రమంలో తన జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు పిల్లలతో కలిసినా జన్మదిన వేడుకలను నిరారంబరంగా చేసుకోవడం నాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.రాబోవు రోజుల్లో సూళ్లూరుపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను రెపరెపలాడిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేయూత చిన్నపిల్లల అనాధ ఆశ్రమంలో ఉన్న పిల్లలకే కాకుండా మరి ఎంతో మందికి సకల సౌకర్యాలు కలిగేలా వారికి భవనాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన తెలియజేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో సూళ్లూరు పేట నియోజకవర్గం ప్రజలందరూ కూడా బిఆర్ఎస్ పార్టీని ఆదరించి ఆశీర్వదించాలని కోరారు.

ఇరు వర్గాల మధ్య ఘర్షణ

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట రైల్వే గేట్ సమీపంలో ఫాస్ట్ ఫుడ్ వద్ద ఇరు వర్గాల యువకుల మధ్య ఘర్షణ.ఒకరిపై ఒకరు కర్రలతో, కత్తులతో, బండరాయితో దాడి. ఇద్దరి యువకులకు తీవ్ర గాయాలు.బాధితులు వెంకటేష్ 28, సునీల్ 25 స్థానికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. వెంకటేష్ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకి తరలించారు. గొడవలకు పాత కక్షలే కారణం అంటున్న స్థానికులు. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు కేసు నమోదు. చేసుకున్నారు. పోలీసులు ఈ గొడవలపై విచారణ చేపట్టి బాధ్యతలు తప్పకుండా అదుపులో తీసుకుంటామన్నారు.

శంకరగిరిజనకాలనీ రామాలయంలో పూజలు

విశాలాంధ్ర-చిల్లకూరు: నూతనంగా నిర్మించిన శ్రీ సీతారాముల వారి ఆలయం ప్రారంభోత్సవం సందర్భంగా శనివారం కళశ స్థాపన, ప్రత్యేక హెూమగుండపూజలు , విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు అత్యంత ఘనంగా, వైభవంగా జరిగాయి. ఆలయానికి విగ్రహాలు, ఆలయప్రదాన.ద్వార దాతలు పట్టాభిరెడ్డి , రామ చంద్రా రెడ్డిలతోపాటు, చిల్లకూరు తానంకి నానాజిపాల్గొన్నారు. తిరు మల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్టు ఆర్థిక సహకారం తో , సమరత సేవా ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో ఆలయ నిర్మాణం జరిగింది.

అఖిలభారత యువజన సమైక్య రాష్ట్రస్థాయి యువజన విద్య వైజ్ఞానిక సంస్కృతిక సమ్మేళనం జయప్రదం చేయండి

విశాలాంధ్ర -తిరుపతి : వరద య్యపాలెం బస్టాండ్ ఆవరణంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. జిల్లా నాయకులు కే. తరుణ్ కుమార్ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు ఆయన మాట్లాడుతూ ఈనెల 27 నుండి 30 వరకు గుంటూరు మహానగరంలో అఖిలభారత యువజన సమైక్య రాష్ట్రస్థాయి కార్యక్రమాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ అల్లూరి సీతారామరాజు కన్నెగంటి హనుమంతు అమరవీరుల స్ఫూర్తితో ముందుకురా లన్నారు. అదే విధంగా నాణ్యమైన విద్య వైద్య ఉపాధి అందరికీ అందేటట్లు నిరం తరం పోరాటం చేస్తున్నది అన్నారు.ఏఐవైఎఫ్ నాయకులు. టి. నాగార్జున. సి మురళి. మాట్లా డుతూ సేవ్ ఇండియా చేంజ్ ఇండియా. అవినీతి అంతం. ఏఐవైఫ్. పంతం నిరుద్యోగ సమస్యల పరిష్కరించాలని నిరం తరం పోరాటం చేస్తున్నది. విద్యార్థి. యువజన. నిరుద్యోగులకు అండగా ఉన్నది ప్రముఖ పరిశ్రమ శ్రీ సిటీలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా బయట రాష్ట్రాల నుంచి వచ్చినటువంటి వారికి ఎక్కువ ప్రధానత ఇస్తున్నారు.వయోపరిమతి పెంచాలి స్థానికులు ఉద్యోగాలు ఇవ్వాలని ఏవైఎఫ్ డిమాండ్ చేస్తుంది. ఏపీకి ప్రత్యేక హెూదా విభజన హామీలు నెరవేర్చాలి. నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న2.35 వేల పోస్టులు భర్తీ చేయాలి. మెగా డీఎస్సీ నిర్వహించాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. ప్రైవేటు కర్ణకు వ్యతిరేకంగా ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కొరకు ఏఐవైఎఫ్ ముందుకు సాగుతున్నది. అందరికీ నైపుణ్యం కలిగిన విద్య. మెరుగైన వైద్యం. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పనకై గుంటూరులో జరుగు రాష్ట్రస్థాయి సంస్కృతిక సమ్మేళన కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా విద్యార్థి యువజనలకు పిలుపునివ్వడం జరిగింది.

ప్రభుత్వ ఆక్రమణ స్థలాలను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - చిట్టమూరు : మండల కేంద్రమైన చిట్టమూరు గ్రామపంచాయతీ పరిధిలో గల కొత్త గుంట కూడలిలో పలువురు ఆక్రమణదారులు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుని రోడ్డుకు ఆటంకం కలిగిస్తున్నారని గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో శనివారం గూడూరు శాసనసభ్యులు వెలగపల్లి వరప్రసాద్ అధికారులతో కలిసి ఆక్రమణ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ కొత్తగుంట కూడలిలో తాసిల్దార్ విజయలక్ష్మి,ఆర్ఐ, రెవెన్యూ సిబ్బంది కలిసి ఇక్కడ ఆక్రమణకు గురైన స్థలాలను గుర్తించి వారం రోజుల లోగా తమకు నివేదిక అందజేయాలని నివేదిక అందిన వెంటనే జిల్లా స్థాయి కలెక్టర్ తో మాట్లాడి ఆర్ అండ్ బి వారి పర్యవేక్షణలో ఆక్రమణస్థలు ఖాళీ చేయించి ఈ కాళీ చేయించిన ప్రభుత్వ స్థలంలో బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయించడం పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించడం ఈ స్థలమునకు రోడ్డుకు మధ్యన ఉన్న డ్రైనేజీ కాలువను మరమ్మతులు చేయించి శాశ్వతంగా ప్రజలకు అందుబా టులో తేవడం జరుగుతుందని అధికారులను తక్షణం నివేదిక ఇవ్వాల్సిందిగా వరప్రసాద్ ఆదేశించారు. ఆయన వెంట వైసీపీ నాయకులు మండల ఉపాధ్యక్షులు బద్దిగా వెంకటరమ ణయ్య, జంగాలపల్లి సుబ్బయ్య, మేరు గల మధు, కొత్తగుంట సుబ్బారెడ్డి,వేణు రెడ్డి పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు మరియు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పల్లంమణి, విజయ్ కుమార్ పలువురుఉన్నారు.

మాకు న్యాయం చేయండి

విశాలాంధ్ర-కోట: కోట పట్టణ పరిధిలోని ఆర్ ఆర్ టి థియేటర్ సెంటర్ రోడ్డు పక్కన నివాసముంటున్న 15 కుటుంబాల్ని రోడ్డు విస్తరణలో భాగంగా ఖాళీ చేయమని గతంలో అధికారులు నోటీసులు పంప డంతో దీనిపై స్థానిక శాసనసభ్యులు వరప్రసాద్‌రావు మాకు న్యాయం చేయాలంటూ విన్నవించుకు న్నారు .దీంతో వారికి ప్రత్యా మ్నాయ స్థలాలు చూపి ఖాళీ చేయించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చారు అయిన ప్పటికీ ఇప్పటివరకు స్థలాలు చూపకుండానే మరల సోమవారం లోగా గడువు ఇచ్చి గృహాలు తొలగించాలంటూ అధికారులు ఆదేశాలు ఇవ్వడంతో శనివారం నిరసన వ్యక్తం చేశారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మేము గత 40 సంవత్సరాలు పైగా ఇక్కడే నివాసం ఉంటూ చిన్న చిన్న కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నామని ప్రత్యామ్నాయ స్థలం చూపుతామంటూ చెప్పి ఇప్పటివరకు చూప లేదని మాకు అధికారులు న్యాయం చేయాలని లేకపోతే ఆత్మహత్య శరణ్యం అంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు.

అర్హత ఉంటే ప్రభుత్వ పథకాలు అందిద్దాం

విశాలాంధ్ర-తొట్టంబేడు: అర్హత ఉన్నవారికందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడటమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఎంపీడీవో సురేష్ బాబు అన్నారు. తొట్టంబేడు మండల పరిషత్ సమావేశపు హాలులో శనివారం జగనన్న సురక్షపై వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై 1వ తేదీ నుంచి ప్రారంభంకానున్న ఈ కార్యక్రమం కింద 16 సచివాలయాల పరిధిలో అర్హత ఉండి పథకాలు అందని వారిని గుర్తించడం జరుగుతుందన్నారు. అటువంటి వారికి ఉచితంగా సంబంధిత సర్టిఫికెట్లను అందజేసి పథకాలకు అర్హులుగా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా కార్యక్రమం విధి విధానాలపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ తరుణాక్షరెడ్డి, డిప్యూటీ తహసీల్దారు వసంత రాజ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బియ్యపు మధువి నీచపు రాజకీయాలు

జనసేన నేత చంద్రబాబును అరెస్టు చేయించడం దుర్మార్గం : టీడీపీ నేత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డివి నీచపు రాజకీయాలు అని... జనసేన నేత కోటా చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయించడం దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్‌ఛార్జి వినుత కోటా భర్త చంద్రబాబుపై పోలీసులు కేసు బనాయించి జైలుకు పంపిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి సబ్ జైలులో ఉన్న కోటా చంద్రబాబును శనివారం టీడీపీ నేత బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డిపరామర్శించారు.ఆయనతో మాట్లాడి సమాచారం తెలుసుకున్నారు. కోటా చంద్రబాబుకు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సానుభూతి ప్రకటించారు. అదేవిధంగా శ్రీకాళహస్తిలోని వినుత కోటా ఇంటికి వెళ్లి పరామర్శించి ఆమెకు ధైర్యం చెప్పారు. ఇకపై ప్రజా సమస్యలపైన... ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి చేసే అరాచకాలపైన ఉమ్మడి పోరు చేద్దామని చెప్పారు. ఇందుకు వినుత కోటా కూడా అంగీకరించారు. కాగా సబ్ జైలులో కోటాచంద్రబాబును పరామర్శించిన అనంతరం అక్కడే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి మీడి యాతో మాట్లాడారు. శ్రీకాళహస్తిలో జరిగే సంఘటనలు చూస్తే బాధ కలుగుతోందన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బియ్యపు మధుసూదనరెడ్డి కక్ష పూరిత రాజకీ యాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తనపై కూడా ఎస్సీ,ఎస్టీ కేసులు పెట్టినట్లు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రజల సమస్య కోసం... దారి కోసం పోరాటం చేసిన జనసేన నేత కోటా చంద్రబాబుపై అక్రమ కేసు బనాయించి అరెస్టు చేయించి జైలుకు పంపడం చాలా దారుణమన్నారు. చంద్రబాబు ఏ తప్పు చేయలే దన్నారు. గాజులమండ్యం సీఐ ఆరోహణరావు ముందస్తు ప్రణాళికతో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డితో చేసుకున్న లోపాయికారి ఒప్పందం మేరకు జనసేన నేత చంద్రబాబుపై అక్రమ కేసు బనాయించారని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆరోపిం చారు. తెలుగుదేశం పార్టీ తరపున ఈ అక్రమ కేసును ఖండిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ అక్రమ కేసులు, అరాచకాలు పోవాలంటే వచ్చే ఎన్నికల్లో చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయాలని... శ్రీకాళహస్తిలో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని బొజ్జల సుధీర్ రెడ్డి కోరారు. తనను గెలిపించక పోతే శ్రీకాళహస్తిలో ప్రజలకు రక్షణ ఉండదన్నారు. బియ్యపు మధు ఇక కేవలం ఎనిమిది నెలలు మాత్రమే ఎమ్మెల్యేగా ఉంటారని... ఆ తరువాత శ్రీకాళహస్తి ప్రజలు అతనిని తరిమి తరిమి కొట్టడంతో పాటు గాడిదపై ఊరేగిస్తారన్నారు. బియ్య పు మధు ఇకనైనా బుద్ధిగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈయన వెంట టీడీపీ నేతలు విజయకుమార్, చెంచయ్యానాయుడు, కాసరం రమేష్,వజ్రం కిషోర్, నెమళ్లూరు బుజ్జి తదితరులు ఉన్నారు.